క్లుప్తంగా

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

రామాపురం : నేడు మండలంలోని సుద్దమళ్ల గ్రామం బయారెడ్డిగారిపల్లె గ్రామ సచివాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి 5 మంది వైద్య బృందం రానున్నట్లు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి



వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ

పెనగలూరు : వాహనదారులు తమవెంట ధృవీకరణ పత్రాలను తెచ్చుకోవాలని ఎస్ఐ సుబ్బారెడ్డి తెలియజేశారు. మంగళవారం బెస్తపల్లి సమీపంలో వాహనాలను తనిఖీ చేసి వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు వాహనాన్ని నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఆటోలను మితిమీరిన వేగంతో నడపరాదని, అధిక లోడుతో ఆటోలు నడిపితే ప్రమాదాలకు కారణం అవుతుంది ఆటో డ్రైవర్లకు తెలియజేశారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

ఆదర్శంగా ఎన్‌జీఓ కాలనీ



రోడ్డును ప్రారంభిస్తున్న నాయకులు

రాయచోటి అర్బన్ : పట్టణంలోని ఎన్‌జీఓ కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతామని వైఎస్ఆర్‌సీపీ కౌన్సిలర్ మదన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎన్‌జీఓ కాలనీలో దేవళం వెనుక వీధిలో రూ.15 లక్షలతో నిర్మించిన సిమెంట్‌రోడ్డును ఆయన ఎస్‌డీహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాల అధినేత హరినాథరెడ్డితో కలసి ప్రారంభించారు. స్థానికులు గోవిందరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రాజారెడ్డి, అబ్బవరం రఘు, భాస్కర్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, గువ్వల బుజ్జిబాబు, అబ్బవరం నాగేశ్వర తదితరులు పాల్గొన్నారు.

నల్లగంగమ్మకు కమ్మలు, ముత్యాలహారం బహూకరణ



అధికారులకు ఆభరణాలను అందిస్తున్న దాతలు

సంబేపల్లె : మండల కేంద్రంలో వెలసిన శ్రీ దేవరరాయి నల్లగంగమ్మకు రాయచోటికి చెందిన కేఆర్ ప్రతాప్ ఆచారి, స్వర్ణకుమారి, సాయిలోకేష్, వినోద్ కుమార్‌లు 12 గ్రాముల బంగారు కమ్మలు, 70 గ్రాముల ముత్యాల హారాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మునగ మురళీ స్వామి, ఈట కొండారెడ్డిలు దాతల పేరిట ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి తీర్థప్రసాదాలు అందించి దుశ్శాలువాతో సత్కరించారు.

ప్రభాస్ పుట్టినరోజు వేడుక



కేక్ కట్ చేస్తున్న గౌరిశంకర్‌రాజు

ఓబులవారిపల్లె : మండలంలోని బొమ్మవరం పంచాయతీలో సినీనటుడు ప్రభాస్ పుట్టినరోజు వేడుకలను సోమవవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు గూడూరు గౌరిశంర్‌రాజు అధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడూరు గంగురాజు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ



పట్టువస్త్రాలు తీసుకొస్తున్న గడికోట మోహన్‌రెడ్డి

గాలివీడు : మండల పరిధి నూలివీడు గ్రామంలో వెలసిన గ్రామ దేవత రేణుక యల్లమ్మకు లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, మండల నాయకులు, భక్తుల నడుమ భారీ ఊరేగింపుతో దసరా ఉత్సవాలలో భాగంగా సోమవారం పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి, ఆవుల నాగభూషన్‌రెడ్డి, సర్పంచ్ ఉమాపతిరెడ్డి, గుమ్మా అమర్‌నాథరెడ్డి, గుండ్లచెరువు సర్పంచ్ ఉమాప్రభాకర్, ఎంపీటీసీ సభ్యులు చంద్రప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ హరినాథరెడ్డి, ఎంపీటీసీ అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన దసరా ఉత్సవాలు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. దసరా పండుగను రోజూ అమ్మవారు భక్తులకు పలు రూపాల్లో భక్తులకు అభయం ప్రసాదించారు. ఏడాది అంతా నీ చల్లని దీవెనలతో కరుణించి, కటాక్షించమని అమ్మవారిని భక్తులు వేడుకున్నారు. ఆలయాల్లో భక్తుల రద్దీ భారీగా కనిపించింది. రాజంపేటలో కన్యకా పరమేశ్వరి గ్రామోత్సవాన్ని జనసందోహం నడుమ కనుల పండువగా నిర్వహించారు. పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టడంతో కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు అమ్మవారి పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

– సాక్షి,నెట్‌వర్క్



రాజంపేట టౌన్: అమ్మవారిశాల వద్ద కిక్కిరిసిన భక్తులు



వీరబల్లెలో అన్నదానం చేస్తున్న దృశ్యం



సిద్దవటం: పూజలందుకున్న గంగా భవాని



పెనగలూరు: అలంకారంలో కామాక్షమ్మ



ఓబులవారిపల్లె: కుమారి పూజలో పాల్గొన్న విద్యార్థులు



సంబేపల్లె: అలంకరణలో దేవరరాయి నల్లగంగమ్మ



రాజంపేట టౌన్: రాజరాజేశ్వరీదేవిగా వాసవీమాత



నందలూరులో రాజరాజేశ్వరీ దేవిగా వాసవీ మాత



నందలూరులో పూజల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్



లక్కిరెడ్డిపల్లె: పూజల్లో పాల్గొన్న మోహన్ రెడ్డి



చిన్నమండెం: పూజల్లో పాల్గొన్న దేవనాథరెడ్డి



రాయచోటి టౌన్: విజయదుర్గా దేవిగా భద్రకాళి



రాయచోటి టౌన్: విజయ దుర్గా దేవిగా కన్యకాంబ



పుల్లంపేట: కాళికాదేవి అలంకారంలో మారమ్మ

ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు తప్పక వేయించాలి

రాయచోటి అర్బన్ : పుట్టిన ప్రతిబిడ్డకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ప్రభుత్వ వైద్యులు భాస్కరరెడ్డి, ఆజాద్‌లు అన్నారు. ప్రపంచ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాలింతలకు పోలియో వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. 0 – 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించడం ద్వారా పోలియోను నిర్మూలనకు తోడ్పాటు అందించాలంటూ కోరారు. అనంతరం రోటరీ క్లబ్ సభ్యులు అష్రఫ్‌అలీ, ఓఆర్‌సీ సుబ్రమణ్యం, ప్రదీప్‌లు వైద్యులను శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వైద్యులను సన్మానించిన క్లబ్ సభ్యులు

వైభవంగా లక్ష్మీవేంకటరమణుడి కల్యాణం

గాలివీడు : మండల కేంద్రంలో వెలసిన శ్రీ లక్ష్మీ వేంకటరమణ స్వామి కల్యాణ మహోత్సవాన్ని సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వేంకటరమణస్వామి కల్యాణోత్సవాన్ని ఆలయ నిర్వాహకులు తంగాల, కే.శేలు వెంకట సిద్దయ్య, రెడ్డమ్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కడివెళ్ల రాంప్రసాద్ శర్మ పర్యవేక్షణలో జరిపారు. స్వామికి రూ. 2లక్షలు విలువ గల బంగారు ఆభరణాలను గాలివీడు ఉప సర్పంచ్ తంగాల వెంకటరత్నం బహూకరించారు. అనంతరం స్వామికి పట్టువస్త్రాలను స్థానికులు తమటం వెంకటరమణారెడ్డి కుటుంబ సభ్యులు సమర్పించారు. వచ్చిన భక్తులకు దాత శెట్టిపాపయ్య అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

వేడుకగా బండలాగుడు పోటీలు

రాజంపేట రూరల్ : మండల పరిధిలోని భువనగిరిపల్లి గ్రామ సమీపంలో సోమవారం దసరాను పురస్కరించుకొని కంభయ్యగారి నరసింహులు ఆధ్వర్యంలో వేడుకగా బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులను ఉత్తేజపరిచేందుకు బండలాగుడు పోటీలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఈ పోటీలలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఆకేపాటి మురళీరెడ్డి, చొప్పా యల్లారెడ్డి, నాగా పృథ్వీపతిరెడ్డి, జి.వెంకటసుబ్బారెడ్డి, డీలర్ సుబ్బరామిరెడ్డి, ఎంపీటీసీ నాగా శేఖర్‌రెడ్డి, స్థానిక నాయకులు ఎంఎల్ నారాయణ, ఎం.లక్ష్మినరసయ్య, కె.నరసింహా, కె.వెంకటరమణ, పూల హరిప్రసాద్, కె.సుబ్రమణ్యం, ఆలయ ధర్మకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి

పోటీలలో పాల్గొన్న కృష్ణతేజరెడ్డి

ఈ పోటీలలో ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి తనయుడు మేడా కృష్ణతేజరెడ్డి పాల్గొన్నారు. కృష్ణతేజరెడ్డిని వైఎస్సార్‌సీపీ పట్టణ యూత్ అధ్యక్షుడు సాయి రాజేష్, ప్రసన్నకుమార్, నవీన్‌లు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హస్తవరం ఉమమాహేశ్వర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డిలు పాల్గొన్నారు.

లక్కీ డ్రా విజేతలకు బహుమతుల ప్రదానం

నందలూరు (రాజంపేట) : దసరా ఉత్సవాలు సందర్భంగా నాగిరెడ్డిపల్లెలో కొలువైన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో నిర్వహించిన లక్కీ డ్రాలో మేస్త్రీ నరేంద్ర విజేతగా నిలిచి 225 గ్రాముల వెండి వస్తువులను గెలుచుకున్నారు. ఈ లక్కీ డ్రా కార్యక్రమానికి ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ద్వితీయ బహుమతిగా వాషింగ్ మిషన్‌ను ఎల్లంపల్లి సుదీప్త, తృతీయ బహుమతిగా రిఫ్రిజిరేటర్‌ను మస్తాన్, నాలుగవ బహుమతిగా 25 గ్రామాల వెండి శంకు చక్రాలను నిచ్చెనమెట్ల గురుప్రసాద్‌లు గెలుచుకున్నారు. అలాగే 30 మందికి కన్సలేషన్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సయ్యద్ అమీర్, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవి, వైఎస్సార్‌సీపీ నాయకులు హిమగిరి నాథ్ యాదవ్, విజయుడు, ఆలయ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎంబలూరు నరసింహస్వామి, మాకం వెంకటకుమార్, చలపాటి నరసింహ శెట్టి, సెక్రటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, ఎ.నరసింహ ప్రసాద్, ఎం.నారాయణ, జి.జయలక్ష్మి, చలపాటి మాధవి, ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



విజేతకు బహుమతిని అందజేస్తున్న ఎంపీపీ మేడా

19 మంది జూదరుల అరెస్ట్

గుర్రంకొండ : మండలంలో 19 మంది జూదరలను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.60,560 స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఎల్లుట్ల పంచాయతీ గేరెడ్డిగారిపల్లె సమీప అటవీ ప్రాంతలో జూదం ఆడుతున్నట్లు సమాచారం అందుకొన్న పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల్లో 10 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 52,160 స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే మండలంలోని నడిమికండ్రిగ పంచాయతీ ప్యారంపల్లె సమీప పొలాల్లో జూద శిబిరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 9 మంది జూదరులను, వారి నుంచి రూ. 8400 స్వాధీనం చేసుకొన్నట్లు ఆయన పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపుతామని ఎస్ఐ దిలీప్ తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని ఆయన సూచించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

సంబేపల్లె : మండల పరిధిలోని గున్నికుంట్ల పంచాయతీ జాండ్రీగారిపల్లె సమీపంలో పేకాటస్థావరంపై సంబేపల్లె ఎస్ఐ షరీఫ్, సిబ్బంది దాడులు నిర్వహించారు. పోలీసుల వివరాల మేరకు జాండ్రీగారిపల్లె సమీపంలో పేకాట ఆడుతున్న సమాచారంతో ఎస్ఐ షరీఫ్ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ఐదు మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ. 26 వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు.

మంత్రి పెద్దిరెడ్డి దృష్టికి మంగంపేట సమస్యలు



మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన ప్రభుత్వవిప్ కొరముట్ల

రైల్వేకోడూరు : రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మంగళవారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు ఆయన స్వగృహంలో కలిసి పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధి పనులను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ ఓబులవారిపల్లె మండలంలోని మంగంపేట బెరైటీస్ మైనింగ్ ప్రభావిత ప్రాంత ప్రజల సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి చేసే విషయాలను ఆయనకు తెలియజేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్టు ప్రభుత్వ విప్ కొరముట్ల చెప్పారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



విజేతకు ట్రోఫీని అందజేస్తున్న విష్ణువర్దన్ రెడ్డి

సంబేపల్లె : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్దన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కట్టిగుట్టపల్లె సమీపంలోని క్రీడామైదానంలో పెద్దజంగంపల్లె, బోయపల్లె మధ్య జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌కు ఆయన హాజరయ్యారు. మ్యాచ్‌లో బోయపల్లె జట్టు పది ఓవర్లకు 102 పరుగులు చేయగా పెద్దజంగంపల్లి తొమ్మిది ఓవర్లకు 103 పరుగులు చేసి విజయం సాధించింది. విజేతకు విష్ణువర్దన్ రెడ్డి, హెచ్‌ఆర్ గ్రూపు అధినేత హేమంత్ కుమార్ రెడ్డి చేతులమీదుగా కప్పును అందజేశారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ తిలక్ కుమార్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఎంపైర్స్ హరీ, అఖిల్, శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా సాయినాథుడి పుణ్యతిథి

రాయచోటి టౌన్ : పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలోని శ్రీ షిరిడీ సాయినాథుడి ఆలయంలో పుణ్యతిథి పూజ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం శ్రీ షిరిడీ సాయినాథుడి 105 సంవత్సరాల క్రితం పుణ్యతిథి (తనువు చాలించిన) కావడంతో ఆలయ కమిటీ డాక్టర్ బయారెడ్డి, సంగమ్మ దంపతుల ఆధ్వర్యంలో హోమాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శమీ పూజ, హోమం నిర్వహించి సాయినాథుడిని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల దర్శన ఏర్పాటు చేశారు. 1



అన్నదానం చేస్తున్న దృశ్యం

భూ ఆక్రమణపై తహసీల్దార్ ఫిర్యాదు

చిన్నమండెం : మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 304లో 0.37 సెంట్ల ప్రభుత్వ భూమిని సర్వాని రహంతుల్లాఖాన్ అనే వ్యక్తి ఆక్రమించినట్లు తహసీల్దార్ క్రిష్ణానాయక్ ఎస్ఐ రమేష్‌బాబుకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలియజేశారు.

గడువులోపు పనులు పూర్తి చేయండి

ఓబులవారిపల్లె : నూతన ఉన్నత పాఠశాల నిర్మాణ పనులలో ఎక్కడా రాజీపడకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని ముఖ్యమంత్రి సలహాదారు రక్కసి ధనుంజయరెడ్డి అన్నారు. సోమవారం తల్లెంవారిపల్లె ఉన్నత పాఠశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. నిర్మాణల పనులపై పలు సూచనలు సలహాలను చేశారు. నిర్దేశించిన సమయంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో లైబ్రరీ, వంటశాల ముఖ ద్వార ఏర్పటుకు స్థలాన్ని పరిశీలించి నిర్మాణ విషయమై పాఠశాల సిబ్బందితో చర్చించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు ఆయన దృష్టికి తీసుకురాగా అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీయూ నాయకుడు గడ్డం ఆదినారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొమ్మూరు నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి, సుదీర్‌రెడ్డి, అమర్‌నాథరెడ్డి, ఉపాధ్యాయులు నరసింహ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ధనుంజయరెడ్డి

ప్రైవేట్ ట్రావెల్స్ చార్జీల దోపిడీలో అధికారుల విఫలం

లక్కిరెడ్డిపల్లె : దసరా పండుగ రద్దీని సాకుగా చేసుకొని ప్రైవేట్ ట్రావెల్స్ వసూలు చేస్తున్న అధిక చార్జీల దోపిడీని అరికట్టడంలో రవాణాశాఖ అధికారులు విఫలమయ్యారని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న ఆరోపించారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె మండలం దప్పేపల్లె గ్రామం జాండ్రపల్లెలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ట్రావెల్స్ ఏపీఎస్‌ఆర్టీసీ కంటే రెండింతలు అదనంగా ఆన్‌లైన్ యాప్‌లు ద్వారా వసూలు చేస్తున్నా రవాణాశాఖ అధికారులు చోద్యం చూశారన్నారు. పండుగకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారి నుంచి ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు టికెట్‌ను అధిక ధరకు విక్రయించాయన్నారు. దీనితో పండుగకు వస్తున్న సామాన్యుల జేబులకు చిల్లుపడిందన్నారు. ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీ అరికట్టేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు స్వరూప్ తేజ, ఈశ్వరయ్య, చంద్రశేఖర్, అనీల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నేత ఎం.అంకన్న

కబడ్డీ టోర్నీ విజేత నాగిరెడ్డిపల్లె జూనియర్స్

నందలూరు (రాజంపేట) : మండలంలోని నాగిరెడ్డిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలు సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో నాగిరెడ్డిపల్లి జూనియర్స్ జట్టు విజేతగా నిలిచింది. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి కుమారుడు యువ నాయకుడు మేడా కృష్ణతేజ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రథమ బహుమతి రూ. 10 వేలు నాగిరెడ్డిపల్లి జూనియర్స్ జట్టుకు, ద్వితీయ బహుమతి రూ. 5 వేలు లేబాక జట్టుకు, తృతీయ బహుమతి రూ. 3 వేలు నాగిరెడ్డిపల్లి సీనియర్స్ జట్టుకు అందజేశారు. మొదటి బహుమతిని జనాబ్ ఎస్టీఖాన్ చారిటబుల్ ట్రస్టు, ద్వితీయ బహుమతి లక్ష్మినారాయణ, తృతీయ బహుమతి సోమేసుల హరికృష్ణలు వితరణ చేశారు. ఉదయం పోటీలను ఎస్ఐ మహ్మద్ అబ్దుల్ జహీర్ ప్రారంభించారు.



విజేతలకు బహుమతి అందజేస్తున్న కృష్ణతేజరెడ్డి

హార్సిలీహిల్స్‌పై సందర్శకుల సందడి

బి.కొత్తకోట : దసరా సెలవుల చివర్లో హార్సిలీహిల్స్ సందర్శకుల తాకిడితో సందడిగా మారింది. రోడ్లపైన, దర్శనా స్థలాల వద్ద, ఎటుచూసిన సందర్శకులే.. ప్రకృతి అందాలు తిలకించే ప్రాంతాలు, పార్కులు, చెట్లకింద, అతిథిగృహాలు, గాలిబండ, రోడ్లపై ఎక్కడ చూసిన సందర్శకులతో కొండ కిక్కిరిసిపోయింది. కార్లు, బైక్‌లు, ఆటోలు, బస్సుల్లో సందర్శకులు కొండకు వచ్చారు. వాహనాల రాకతో రోడ్లన్నీ రద్దీగా మారిపోయాయి. దుకాణాలు, హోటళ్ల వ్యాపారాలు జోరుగా సాగాయి. సందర్శకులతో వ్యూపాయింట్లు, గాలిబండ, అటవీప్రాంగణం, పార్కులు నిండిపోయాయి.